



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైయస్ఆర్ కడప

గురువారం 07 ఆగస్టు 2025

పేజీలు - 08




# పులివెందులలో ఉద్రిక్తత!

## నేతలపై దాడులు.. బెదిరింపులు.. ఫిర్యాదులు

- నల్లగొండవారి పల్లెలో మరోసారి టీడీపీ-వైసీపీ మధ్య ఘర్షణ
- ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, వైసీపీ నాయకుడు వేల్పుల రాముపై దాడి
- రక్త గాయాలు.. వాహనాలు ధ్వంసం
- స్వతంత్ర అభ్యర్థి సురేష్‌రెడ్డిపై దాడి జరిగిన 24 గంటలు గడక ముందే మరోదాడి

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

పులివెందుల జడ్పీటీసీ రాజకీయం హీటెక్కింది. టీడీపీ - వైసీపీ మధ్య ఆధిపత్యపోరు తారాస్థాయికి చేరింది. ఘర్షణా వాతవరణం చోటుచేసుకుంది. బెదిరింపులు.. దాడులు.. ఫిర్యాదులతో హైటెన్షన్ చోటుచేసుకుంది. అధికార పార్టీ అక్రమంగా వ్యవహరిస్తోందని వైసీపీ నేతలు అంటున్నారు. గతంలో మాదిరి దౌర్జన్యం చేస్తే చూస్తూ ఊరుకోమని టీడీపీ నేతలు వార్నింగ్ ఇస్తున్నారు. ఒకవైపు కేసులు.. బైండవర్‌లు. మరోవైపు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను తలదన్నేలా పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయి. తొండూరు మండలం సైదాపురానికి చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ రెడ్డి అలియాస్ చంటి, అమరేశ్వరరెడ్డి అనే వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం దాడి చేసి గాయపరిచారు. 24 గంటలు గడవక ముందే తాజాగా బుధవారం వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఆపార్టీ నాయకుడు వేముల రాముపై దాడి జరిగింది. దీంతో పులివెందులలో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం రెండు పార్టీల నేతలు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు పార్టీ నేతలు, కార్యకర్తలు ఘర్షణకు దిగుతున్నారు. ఉత్కంఠ చోటుచేసుకుంది. మిగతా 2పేజీలో



## వైసీపీ ఎమ్మెల్సీపై దాడి

### వాహనం ధ్వంసం

జడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచార నేపథ్యంలో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంటోంది. బుధవారం పులివెందుల మండలం నల్లగొండువారిపల్లిలో వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, పార్టీ నాయకుడు వేల్పుల రాముపై కొంత మంది వ్యక్తులు దాడి చేశారు. రాళ్లు, రాడ్లతో వారి వాహనాలను ధ్వంసం చేశారు. ఈ దాడిలో వారికి గాయాలు కావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వేల్పుల రామును.. పోలీసులు తమ వాహనంలోనే పులివెందుల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్సీకి కూడా గాయాలయ్యాయి. ఈ ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే వైయస్ఆర్‌సీపీ ఎంపీ అవినాష్ రెడ్డి.. ఆసుపత్రికి వెళ్లి రామును పరామర్శించారు. ఆసుపత్రి వద్దకు భారీగా వైయస్ఆర్‌సీపీ శ్రేణులు చేరుకుంటున్నారు.

## గెలుపుపై ఎవరి ధీమా వారిదే!

- పులివెందులలో విజయం కోసం వ్యూహాత్మకంగా రెండు పార్టీలు
- స్థానిక నేతలు ప్రచార పర్వంలో ముందుకెళుతున్న ఆయా పార్టీ నాయకులు
- ఎన్నిక చిన్నదైనా జడ్పిటిసి ఎన్నిక కడప రాజకీయాన్ని వేడెక్కిస్తుండగా రెండు రాజకీయ పార్టీలు




పులివెందుల మేజర్ న్యూస్:

మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల సిట్టింగ్ ఎమ్మెల్యే వైసీపీ అధినేత సొంత నియోజకవ ర్గంలో జరగనున్న జడ్పిటిసి ఎన్నికలలో ప్రధాన పార్టీలు గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తుండగా, అందివచ్చిన అధికార బలంతో విజయాన్ని అందిపుచ్చుకునేందుకు టిడిపి ప్రయత్నం చేస్తుండగా, అందించిన సంక్షేమాన్ని మరియు సానుభూతిని సద్వినియోగ పరుచుకునే రీతిలో వైకాపా పార్టీ ఉండగా, రెండు పార్టీలలోనూ ప్రముఖులైన వారితో నిర్వహిస్తున్నటువంటి ప్రచారం ప్రాముఖ్యత సంతరించుకున్నవి. పులివెందుల జడ్పిటిసిలో మొత్తం 10,601 ఓట్లు ఉండగా గడచిన సార్వత్రిక ఎన్నికలలో తమ తమ పార్టీలకు నమోదైన ఓట్ల శాతాన్ని పరిగణలోనికి తీసుకుని పార్టీలు ముందుకు వెళ్తున్నాయి. పులివెందులలో విజయం కోసం వ్యూహాత్మకంగా టిడిపి పావులు కలుపుతూ మండల పరిధిలో వైకాపా ప్రధాన నాయకులపై దృష్టి సాధించి వారిని ఇప్పటికే పార్టీలో చేర్చుకోవడంలో బీటెక్ రవి విజయం సాధించగా, పులివెందుల జడ్పిటిసి అంటే పులివెందుల నియోజవర్గానికి ప్రాముఖ్యమైనదని అందువల్లనే దీన్ని ..మిగతా 2వపేజీలో

## రాయలసీమ జోన్ పరిధిలో సిఐలు బదిలీలు



వార్త 2వపేజీలో

## మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : .ఇటీవల సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించేందుకు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నారని తక్కువ సమయంలో అధిక లాభాలు ఇస్తామని ప్రలోభ పెట్టే మోసగాళ్లు, ప్రత్యేకంగా టెలిగ్రా మ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ..మిగతా 2వపేజీలో

## దాడికి నిరసనగా పులివెందులలో వైసీపీ భారీ ర్యాలీ



4లో

## మహిళా సాధికారత కోసమే ... మిషన్ శక్తి

### జిల్లా స్థాయి మిషన్ శక్తి కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

మహిళల భద్రత, సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం 'మిషన్ శక్తి' కార్యక్రమాన్ని ప్రారంభించిందనీ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో మిషన్ శక్తి కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి మిషన్ శక్తి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ మిషన్‌శక్తిలో 'సంబల్' మరియు 'సమర్థ్య' ఉప పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. "సంబల్" పథకం మహిళల భద్రతకు, "సమర్థ్య" పథకం మహిళల సాధికారత కోసం ఏర్పాటు చేసిందన్నారు. వన్ స్టాప్ సెంటర్లు ద్వారా చట్టపరమైన కౌన్సెలింగ్, మానసిక-సామాజిక కౌన్సెలింగ్లు అందించాలని అలాగే చైల్డ్ మ్యారేజ్ నిర్మూలనకు అవగాహన కల్పించాలన్నారు.సమర్థ్య పథకంలో భాగంగా బాధిత మహిళలకు పునరావసం కల్పించే శక్తి సదన్‌లు కడపలో 3 మైదుకూరులో 1 పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో శక్తి సధన్లను బలోపేతం చేసి మహిళలు ఆర్థికంగా ..మిగతా 2వపేజీలో

# పులివెందులలో ఉద్రిక్తత!

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 12న ఎన్నిక జరుగనున్న పులివెందుల జడ్పీటీసీ స్థానానికి ఏడాది పదవీ గడువే ఉన్నప్పటికీ ఈ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకుంది. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైయస్.జగన్ పుట్టి పెరిగిన అడ్డా కావడంతో ఎట్టి పరిస్థితుల్లో ఈ జడ్పీటీసీ స్థానాన్ని సాధించి తీరాలని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు పట్టుదలగా ఉన్నారు. తద్వారా జగన్‌ను మానసికంగా దెబ్బతీయాలని సీఎం భావిస్తున్నారు. అందుకు తగ్గట్టు వ్యూహాలతో పార్టీ శ్రేణులను జడ్పీటీసీ ఎన్నికల బరిలో దింపారు. బీటెక్.రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి పోటీ చేస్తున్నారు. వైసీపీ నుంచి మృతి చెందిన జడ్పీటీసీ మహేశ్వరరెడ్డి కుమారుడు హేమంత్‌రెడ్డి బరిలో ఉన్నారు. జడ్పీటీసీ స్థానం చిన్నదే అయినా.. అది పులివెందుల స్థానం కావడంతో టీడీపీ సీరియస్‌గా తీసుకుంది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్.సవిత, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు), పులివెందుల నియోజక వర్గ ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవీ), ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి టీడీపీ అధిష్టానం బాధ్యతలు అప్పగించింది. దీంతో పాటు జిల్లాకు చెందిన కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, జమ్మలమడుగు నియోజక వర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, బద్వేల్ నియోజక వర్గ నాయకుడు రితేష్‌రెడ్డిలు సైతం టీడీపీ అభ్యర్థికి మద్దతుగా పావులు కదుపుతున్నారు. ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో పాటు వారికి పరిచయాలున్న ప్రాంతాల్లోని వైసీపీ శ్రేణులను టీడీపీ తీర్థం పుచ్చుకునేలా ప్రయత్నిస్తున్నారు. దీంతో గత మూడు రోజులుగా పులివెందుల మండల పరిధి లో పార్టీ ఫిరాయింపులు జోరుగా సాగుతున్నాయి. పులివెందుల మండలం కొత్త పల్లె గ్రామానికి చెందిన వైకాపా జిల్లా అధికార ప్రతినిధి మోడెం పుష్పనాథరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ ప్రసాద్ యాదవ్, పులివెందుల పురపాలకకు చెందిన 18వ వార్డు కౌన్సిలర్ కమలమ్మ, ఆమె భర్త శేషు, పులివెందుల మండల పరిషత్ ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, మండల పరిధిలోని అచ్చవెల్లి పంచాయతీకి చెందిన వైకాపా సర్పంచి షరీఫ్, అచ్చవెల్లి గంగమ్మ దేవస్థాన కమిటీ ఛైర్మన్ జయ చంద్రారెడ్డిలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా ఇ.కొత్తపల్లికి చెందిన విద్యాసంస్థల అధినేత ఓబుల్ రెడ్డి, రఘురాం, అలీబాబా, సాయి తదితరులు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వైకాపాను వీడి మంగళ వారం టీడీపీలో చేరారు. నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు ఓబుల్ రెడ్డి, కనంపల్లికి చెందిన నలభై కుటుంబాలు పుష్పనాథరెడ్డి, పేర్లపార్థసా రథిరెడ్డి ఆధ్వర్యంలో బీటెక్ రవి సమక్షంలో టీడీపీలో చేరారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి సమక్షంలో మల్లికార్జునపురానికి చెందిన వంద కు టుంబాలు టీడీపీ కండువా కప్పుకున్నాయి. ఇలా వైసీపీ నుంచి టీడీపీలోకి వలస లు జోరుగా సాగుతున్నాయి. ప్రధానంగా వైసీపీకి మంచిపట్టున్న నల్లపురెడ్డిపల్లి, ఎర్రబల్లి, మల్లిఖార్జునపల్లి వంటి గ్రామాలపై టీడీపీ దృష్టి సారించింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతోంది.

**మరోవైపు దాడుల పరంపర..**

ఒకవైపు పార్టీ ఫిరాయింపులు జరుగుతుండగానే మరోవైపు బెదిరింపులు.. దాడుల పర్వానికి తెరలేసింది. బుధవారం ఏకంగా వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పైనే దాడి చేసి ఆయన వాహనాన్ని ధ్వంసం చేశారు. ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. ఎమ్మెల్సీతో పాటు వేముల రాము అనే వ్యక్తిపై కూడా ఈ దాడి జరిగింది. దీంతో పులివెందులలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. వైసీపీని వీడి ఇటీవల టీడీపీలో చేరిన మండల పరిషత్ ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డిని చంపే స్తామంటూ వైసీపీ నేతలు కొందరు బెదిరించారని తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసు కేసు నమోదైంది. పరిస్థితి అంతటితో ఆగక తొండూరు మండలం సైదాపురానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి సురేష్ రెడ్డి అలియాస్ చంటి, అమరేశ్వర రెడ్డి అనే వ్యక్తులపై గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం దాడి చేసి గాయపరి చారు. క్షతగాత్రులను పులివెందులలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వీరిని ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి పరామర్శించారు. దాడులతో భయభ్రాంతు లకు గురి చేయాలని చూస్తున్నారని ఎంపీ ఆరోపించారు. ఎన్ని దాడులు చేసినా మేము భయపడేది లేదని.. ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశా రు. ఇది జరిగిన 24 గంటలు కాకముందే వైసీపీ నేతలపై మరో దాడి జరిగింది. పులివెందుల మండల పరిధిలోని నల్లగొండవారి పల్లె గ్రామంలో ప్రచారానికి వెళ్లి న ఎమ్మెల్సీ రమేస్ యాదవ్, వేల్పుల వైకాపా నాయకుడు రామలింగారెడ్డి (వేల్పు ల రాము)పై దాడి చేశారు. వాహనాల అద్దాల ధ్వంసం చేశారు. ఈ దాడిలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌కు స్వల్ప గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు.

## గెలుపుపై ఎవరి ధీమా వారిదే!

(మొదటి పేజీ తరువాయి)

నిలబెట్టుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తుండగా వైసీపీ చేతిలో ఉన్న ఈ సీటుని గెలుచుకోవడం ద్వారా తమ సత్తా చాటాలని టిడిపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది, పులివెందుల జడ్పిటిసిగా నెగ్గిన మహేశ్వర్ రెడ్డి ఒక ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నికలు సంభవించగా సానుభూతి మరియు సాంప్రదాయాలను కొనసాగిస్తూ మహేష్ రెడ్డి కుమారుడైనటువంటి హేమంత్ కుమార్ రెడ్డి నామినేషన్ వేయగా, టిడిపి తరఫున బీటెక్ రవి సతీమణి మా రెడ్డి లతా రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు, వైకాపా తరపున ఇప్పటికే ఎంపీ అవినాష్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి మరియు స్థానిక నేతలు ప్రచార పర్వంలో ముందుకెళ్తుండగా, టిడిపి తరఫున బీటెక్ రవి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జిల్లా టిడిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి మరియు భూపేష్ రెడ్డిలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు, ఏది ఏమైనప్పటికీ ఎన్నిక చిన్నదైనా జడ్పిటిసి ఎన్నిక కడప రాజకీయాన్ని వేడెక్కిస్తుండగా రెండు రాజకీయ పార్టీలు బై ఎలక్షన్స్ మీద సీరియస్‌గా దృష్టి సారించి విజయాన్ని అందుకోవాలని పావులు కదుపుతున్నారు.

## రాయలసీమ జోన్ పరిధిలో సిఐలు బదిలీలు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** రాయలసీమ జోన్ పరిధిలో పలువురు సిఐ లకు స్థానాచలనం కల్పిస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు, జోన్ పరిధిలో 36 మంది సిఐ లను బదిలీ చేశారు, కడప జిల్లా పరిధిలో ఎర్రగుంట్ల సిఐ గా ఉన్న నరేష్ బాబు ను జమ్మలమడుగు కు బద్వేల్ సిఐ గా ఉన్న రాజగోపాల్ ను ప్రొద్దుటూరు ట్రాఫిక్ సిఐగా, అలాగే జమ్మలమడుగు సిఐ గా ఉన్న లింగప్పను బద్వేల్ సిఐగా, కడప విఆర్ లో ఉన్న భాస్కర్ రెడ్డిని జమ్మలమడుగు రూరల్ సిఐ గా రాయచోటి ట్రాఫిక్ సిఐ గా ఉన్న విశ్వనాథ్ రెడ్డి ని ఎర్రగుంట సిఐగా కడప వి ఆర్ లో ఉన్న సురేష్ రెడ్డిని సోషల్ మీడియా సైబర్ సెల్ సిఐగా, రాజంపేట సిఐ రాజాను కొండాపురం సిఐగా, కడప వి ఆర్ లో ఉన్న నాగార్జునను రాజంపేట సిఐగా బదిలీ చేస్తూ బుధవారం ఈ మేరకు డీఐజి ఉత్తర్వులు జారీ చేశారు,

## మహిళా సాధికారత కోసమే మిషన్ శక్తి

(మొదటి పేజీ తరువాయి)



అభివృద్ధి చెందడానికి నైపుణ్య శిక్షణలు, ఉపాధికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.బాలికల రక్షణ, విద్య, లింగ నిర్ధారణను నివారించేందుకే 'బేటీ బచావో.. బేటీ పడావో" పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు.ఈ పథకం కింద బాలికల పుట్టుపుట్టిన దశ నుండే సంరక్షణ కల్పించేందుకు ఐసిడీఎస్, ఆరోగ్య, విద్యా శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.'మిషన్ శక్తి' లో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం కింద మొదటిసారి ప్రసవానికి 5వేలు రూపాయలు , రెండవ ప్రసవంలో ఆడపిల్ల జన్మిస్తే 6వేలు రూపాయలు అందిస్తోందని తెలిపారు. మహిళల పరిరక్షణకు 181 ఉమెన్ హెల్ప్ లైన్ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పోష్ ఆక్ట్ కింద నమోదైన మూడు కేసులను పరిష్కరించామని తెలిపారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు, రైల్వే స్టేషన్, హాస్పిటల్స్ లలో మదర్ బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు, పిల్లల సమస్యలను తెలియచేయడానికి కార్యాలయాల్లో పాఠశాలల్లో సి బాక్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మహిళల కోసం చేపడుతున్న ప్రాజెక్టులు, స్కిల్స్ డెవలప్మెంట్ కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. మహిళల హక్కులు, రక్షణ కోసం మిషన్ శక్తినీ సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు మహిళా సాధికారిత అధికారి పి.రమా దేవి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డీఈవో శంషుద్దీన్,స్టెప్ సీఈవో సాయి గ్రేస్, సీపీవో హాజరత్తయ, కమిటీ సభ్యులు,తదితరుల పాల్గొన్నారు.

# వైకాపా నాయకులపై దాడి

### పులివెందుల ఉప ఎన్నికలలో ఘర్షణ వాతావరణం - మోహరించిన పోలీసులు

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఈనెల 12వ తారీకు జరగబోవు జడ్పిటిసి ఉప ఎన్నికలలో భాగంగా పులివెందుల మండల పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామంలో వైకాపా నాయకులు వేల్పుల రాము, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ వైసిపి శ్రేణులు ప్రచార కార్యక్రమం మరియు తెలిసిన వారిని పలువురుని కలవడానికి రావడం జరిగింది. ఈ విషయాలు తెలుసుకున్న కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆయుధాలతో వారిపై దాడికి దిగారు. ఈ దాడులలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ,వేల్పుల రామలింగారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి వారిని గ్రామస్తులు హుటా హుటిన ఒక ప్రైవేట్ ఆస్పత్రికి వైద్య చికిత్సల కోసం ఆసుపత్రికి తరలించారు. నల్లగొండ వారి పల్లి గ్రామస్తుల వివరాల మేరకు వైకాపా నాయకులు సజావుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే కొంతమంది తెలియని వ్యక్తులు కార్లలో వచ్చి వైసిపి వాహనాలను అడ్డగించి పలు ఆయుధాలతో కార్లను ధ్వంసం చేసి వారిని గాయాల పాలు చేశారని తెలిపారు. ఈ విషయాలు తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని ఘర్షణ



వాతావరణ వివరాలను సేకరించి పనిలో నిమగ్నమయ్యారు.

# మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలను టార్గెట్ చేస్తున్నారని అలాంటి పెట్టుబడి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ప్రజలకు సూచించారు. ఇటీవల జిల్లాలో మరియు రాష్ట్రవ్యా ప్తంగా కొన్ని ఆన్‌లైన్ పెట్టుబడి మోసాల కేసులు నమోదవుతున్నాయని ఈ మో సాలలో ప్రజలు వందల నుంచి లక్షల రూపాయలు నష్ట పోతున్నారన్నారు.

**మోసపూరిత విధానం**

మోసగాళ్లు ముందుగా టెలిగ్రామ్ వాట్సప్ గ్రూప్‌లకు "ఇన్వెస్ట్ చేసి డబ్బు డబుల్ చేసుకోండి" అంటూ లింకులు పంపుతారు. లాభం చూపి : ప్రాథ మికంగా మీరు పెట్టిన రూ. 1000 లేదా రూ. 2000 కు డబల్ లాభాలు వచ్చేలా నమ్మిస్తారు. మరింత డిపాజిట్ : ఆ తర్వాత భారీ లాభాల కోసం రూ. 10,000 లేదా రూ. 50,000 వరకూ డిపాజిట్లు చేయమంటారు. చివరికి లింకు బ్లాక్ చేయడం, డబ్బు విత్‌డ్రా కాకపోవడం లాంటివి చేస్తారు. అని ఎస్పీ తెలిపారు,

**ఇటీవల నమోదైన ఉదాహరణలు:**

ఓ మహిళా ఉద్యోగిని రూ. 1.8 కోట్లు నష్టపోయింది వాట్సాప్ గ్రూప్ లో స్టాక్ మార్కెట్ పరిజ్ఞానం ఉన్నట్లు ఆకర్షణీయంగా మాట్లాడుతూ మాటల గారడితో ఫలానా కంపెనీ లో భారీ లాభాలు వస్తాయని ఊరిస్తూ మరో వైపు సైబర్ మోసగాళ్ల అనుచరులతో అదే గ్రూప్ లో 'సార్.మీరు రికమండ్ చేసిన కంపెనీ షేర్ ధర నిజంగా పెరిగింది సార్. థాంక్ యు సార్' అంటూ పొగుడుతూ మెసేజ్ లు పెడతారు ఆ తర్వాత. గ్రూప్ లో చేరిన అమాయకులు నిజమే కాబోలు.అని మోసపూరితంగా నమ్మించి సైబర్ నేరగాళ్ల ఫేక్ అకౌంట్లకు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టేలా చేసి మోసం చేస్తారు. అని తెలిపారు, ఇటీవల కాలంలో మ్యాట్రిమోనీ ద్వారా ఆన్లైన్లో పరిచయమైన ఓ యువతి షేర్ మార్కెట్ ట్రేడింగ్ లో గ్యారెంటీ ప్రాఫిట్ అంటూ మరో యువకుడు బురిడీ కొట్టించి 17 లక్షలు రూపాయలు లాగేసుకున్నారని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు,

**ప్రజలకు సూచనలు:**

ఆర్‌బిఐ, సెబి వంటి చట్టబద్ధ సంస్థల నుండి గుర్తింపు పొందని ఏవైనా ఫైనాన్స్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా డబ్బు లు పెట్టవద్దని ఆయన ప్రజలకు తెలిపారు,

ఎలాంటి అనుమానాస్పద లింకులు వచ్చినా క్లిక్ చేయకుండా ఉండాలని అన్నారు, జిల్లా ప్రజలు మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ సెల్‌కు ఫిర్యాదు చేయాలన్నారు,

# ఏకపక్ష దాడి కాదు ఇది పరస్పర దాడి

## వైసీపీపై బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని నల్లగొండ వారి పల్లెలో బుధవారం జరిగిన సంఘటన ఏకపక్ష దాడి కాదు ఇది పరస్పర దాడి జరిగిన మాట వాస్తవమేనని వైసీపీపై బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత మీడియా ఉందని అబద్ధం నిజం చేయాలని, ప్రచారం చేసుకోవడం కోసం పోలీసు వారు వైసీపీకి కనంపల్లె కోత్తపల్లె అనుమతులు ఇచ్చారని టిడిపి అయిన మాకు నల్లగొండువారి పల్లె లో అనుమతి ఇచ్చారు. ఈ నేపథ్యంలోవేల్పుల రాము మరి కొందరు కలిసి మా పార్టీ ఏజెంట్ల దగ్గరికి వచ్చి ప్రలోభాలు పెట్టి ఒత్తిడి చేశారు.మా పార్టీ నేతలను ఒత్తిడి చేసుకుంటూ వెళ్ళారు..ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. వాళ్ళు అడిగిన గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరగలేదు,నిన్న జరిగిన గొడవలు లేని వ్యక్తుల పేర్లు కేసులు పెట్టారు.మా పార్టీ కార్యకర్తపై వేల్పుల రాము మా పార్టీ కార్యకర్తపై కులం పేరుతో దూషించారు.మేము గొడవ చేసినట్లు నిరూపిస్తే, పోలీసులతో అరెస్ట్ అంటున్నారు.పోలీసులు మాకు అవసరం లేదు, పోలీసులు లేకుండా రండి తేల్చుకుందాం. మేము ఏ గ్రామానికి వెళ్ళినా పార్టీలో చేరుతున్నారు. మా అధినేత పై ఇస్టారుసారం మాట్లాడితే ఉపేక్షించాం, గాయ పడిన మా కార్యకర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ దాడి ఏకపక్ష దాడి కాదు ఇది పరస్పర దాడి జరిగిందన్నమాట వాస్తవమేనని తెలిపారు.

# ఒంటిమిట్టలో సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట లో ఈ నెల 12 న జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో మండలంలోని మంటపంపల్లి , మారయ్యగారిపల్లి, చిన్నకోత్తపల్లి, పెన్నపేరూరు, తప్పెట వారిపల్లి సమస్యాత్మక గ్రామాల్లో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప సబ్ డివిజనల్ పోలీస్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు ఉత్తర్వుల మేరకు సాయుధ బలగాలతో పోలీసు అధికారులు ఫ్లాగ్ మార్చ్ మరియు కార్డన్ అండ్ సర్చ్ నిర్వహించారు. ప్రశాంత, స్వేచ్ఛాయుత ఎన్నిక లక్ష్యంగా రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పిస్తూ మంటపంపల్లి , మారయ్యగారిపల్లి గ్రామాలలో కార్డన్ అండ్ సర్చ్ మరియు చిన్నకొత్తపల్లి, పెన్నపేరూరు, తప్పెట వారిపల్లి గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎవరైనా ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కడప సబ్ డివి జనల్ పోలీస్ ఆఫీసర్ ఉత్తర్వుల మేరకు ఒంటిమిట్ట టి.బాబు, కడప తాలూకా ఎస్.ఐ తులసి నాగ ప్రసాద్, కడప IIటౌన్ ఎస్.ఐ సిద్దయ్య మరియు స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పైన దాడి అప్రజాస్వామ్యం : తవ్వా వెంకటయ్య



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలో ఈనెల 12 న జరిగే జడ్పిటిసి ఉప ఎన్నికల కోసం పులివెందుల మండలం నల్ల గొండువారి పల్లెలో చేస్తున్న ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపి నాయకులపై, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పైన చేసిన దాడి అప్రజాస్వామ్యమని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంక టయ్య పేర్కొన్నారు. ఖాజీపేటలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలు కొలమానమని కూటమి నేతలు అందుకు భిన్నంగా ప్రవర్తించి ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. నేతలు ఎవరికి వారు ప్రచారం చేసుకోవాలని అంతిమంగా ప్రజల తీర్పును గౌరవించాలే తప్ప ఇటువంటి భౌతిక దాడి హేయమన్నారు. దీన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. కూటమి నేతలు భౌతిక దాడులతో ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి ప్రజలలో చులకన కావద్దన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలలో మొదలైన వ్యతిరేకతను అణచివేయడానికే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారనన్నారు. పోలీస్ అధికారులు ఇటువంటి వాటిని తీవ్రంగా పరిగణించి ప్రజాస్వాన్ని కాపాడాలని కోరారు.

# పార్లపల్లి గ్రామంలో వీధి కుక్కల వల్ల భయపడుతున్న ప్రజలు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పార్లపల్లి గ్రామంలో బుధవారం వీది కుక్కల వల్ల పదిమందికి పైగా గాయాల పాలయ్యారు.పిల్లలు, పెద్దలు, మహిళలు,భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆ గ్రామ వీధిలో తిరు గుతున్న పిల్లలు స్వతంత్రంగా స్కూళ్లకు వెళ్లాలన్న, అంగడికి పంపించాలన్న, ఆడుకునేందుకు పోతామన్న ఆ గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

**పదిమందికి పైగా గాయాలు చిన్నారులపై తీవ్ర దాడి**

పార్నపల్లి గ్రామంలో కుక్కల దాడిలో ప్రణయ్ చౌదరి, (7) అఖిల్ రెడ్డి( 9)అనే చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. ఇంకా ఎనిమిది మందికి పైగా స్థానికులు కూడా కుక్కల దాడికి గురై ఆసుపత్రికి తరలించబడ్డారు. వీరిలో చాలామందికి చేతులు, కాళ్లపై గాయాలయ్యాయని సమాచారం. ప్రణయ్ చౌదరి నీ పెదవులపై కరవడంతో మెత్తని ప్రదేశమే పెద్ద గాయం కాగా లింగాల ప్రాథమిక హాస్పిటల్కు తీసుకువెళ్లగా డాక్టర్ పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళమని చెప్పినట్టు డాక్టర్ అన్నారు. ఆ గ్రామంలో వీధులలో తిరగాలన్న పిల్లలు బహిరంగంగా ఆడుకునే స్థితి ప్రజలు బయటకు వచ్చే పరిస్తితి లేకుండా పోయింది. పిచ్చికుక్కల వల్ల గ్రామ ప్రజలు తీవ్ర భయ ఆందోళనకు గురవుతున్నారు. ఇకనైనా మా గ్రామాన్ని వీధికుక్కల బారి నుండి కాపాడాలని అధికారులకు స్థానికులు విన్నపిస్తున్నారు.

# బస్సు - బైక్ ఢీ వాహనదారునికి గాయాలు

**కాలు విరిగిన చౌడయ్యను " 108 ద్వారా రిమ్స్ కు తరలింపు - ప్రాణాపయస్థితిలో బాధితునికి తక్షణ సహాయం - వల్లూరు పోలీసులు..**



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గోటూరు సమీపంలో ఈద్గా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితుడిని ఆదుకున్న పోలీసుల చర్యలు ప్రజల్లో ప్రశంసలతో కూడిన స్పందన కలిగిస్తున్నాయి, కడప నుండి ప్రొద్దుటూరుకు వెళ్తున్న బస్సు, ఎర్రగుంట్ల వైపు నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకుడిని ఢీకొన్న ఘటనలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడి కాలు ఇరిగి, రక్తస్రావం జరగడం వల్ల ప్రాణాపాయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతూ కనిపించిన అతన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు, సమాచారం అందుకున్న వెంటనే వల్లూరు పోలీసులు అలర్ట్‌గా స్పందించారు, ఒక్కక్షణం ఆలస్యం చేయకుండా సంఘటన స్థలానికి చేరుకుని, బాధితుడికి ప్రాథమిక సహాయం అందించెందుకు 108 అంబులెన్స్ ద్వారా తక్షణమే కడప రిమ్స్‌కు తరలించారు, వారి వేగవంతమైన చర్య వల్ల చౌడయ్య అనే బాధితునికి సమయానికి వైద్యం అందించేందుకు రిమ్స్ కు తరలించారు, చౌడయ్య కాజీపేట మండలం, అప్పనపల్లి గ్రామానికి చెందినవాడుగా గుర్తింపు, ప్రమాద సమయంలో అతను తన ఉద్యోగ స్థలమైన కడప లోని జ్యువెలరీ షాపుకు బంధు వుల ఇంటి నుండి బయలు దేరాడు, వల్లూరు పోలీసుల ఈ బాధ్య తాయుత స్పందనపై స్థాని కులు అభినందనలు తెలుపుతున్నారు, పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేసే వారే కాదు, అవసర మైన ప్పుడు జీవన దాతలుగా కూడా నిలుస్తారని మరో సారి నిరూపిం చారు అంటూ ప్రశం సలు కురిపి స్తున్నారు..

# తక్షశిల కోచింగ్ సెంటర్ నుండి 36 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గాంధీ రోడ్డులో వున్న తక్షశిల కోచింగ్ సెంటర్ ప్రారంభించిన తొలి సంవత్సరంలోనే ఒకేసారి 36 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కోచింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి పూతి భావన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక తక్షశిల కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొంది ఒకేసారి మొదటి పోటీలోనే 36 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల ఆమె అభినందనలు తెలుపుతూ ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కానిస్టేబుల్ ఉద్యోగంతో సరిపెట్టుకోకుండా మరింత ఉన్నత పదవులకు అర్హత పొందాలని సూచించారు. అనంతరం కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఆమె ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా అగ్నిమాపక అధికారి బసిరెడ్డి, తక్షశిల కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సురేంద్ర, సిబ్బంది నిర్మల్, సాగర్, సురేష్, నరేష్ మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 36 వేతన సవరణ చేసి మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** జీవో నెంబర్ 36 వేతన సవరణ చేసి మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని బుధ వారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రొద్దుటూరు ఏఐటీయూసీ అను బంధ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పెన్నా నగర్ లోని సిపిఐ కార్యాలయం నందు రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుప ునిచ్చారు. మున్సిపల్ వర్కర్స్ డిమాండ్లను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని తెలియజేస్తూ, పారిశుద్ధ కార్మికులకు, ఇంజినీరింగ్ కార్మికులకు, పార్కు కూలీలకు, ఆఫీస్ సిబ్బందికి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, అలాగే జీవో నెంబర్ 36 వేతన సవరణ చేసి మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. పర్మనెంట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఆరు డీఏలను సరెండర్ లీవులు పిఆర్సిలను విడుదల చేయాలన్నారు. రిటైర్డ్ కార్మికులకు ఎన్ఫోర్స్మెంట్ గ్రాడ్యుటీ బకాయిలు తక్షణం చెల్లించాలని, స్కూల్ స్వీపర్లకు, వాచ్మెన్ లకు, టాయిలెట్ వర్కర్లకు కనీస వేతనంగా 21 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, డైలీ వేజ్ కార్మికులను అవుట్సోర్సింగ్ లోకి తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, 13వ వార్డు కౌన్సిలర్ ఎస్ ఇర్ఫాన్ భాష హాజరై ఏపీ మున్సిపల్ కార్మికులకు పార్టీలకు అతీతంగా మద్దతుగా నిలుస్తామని తెలిపారు.

# ప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్‌లపై శిక్షణ





కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ : పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని జెడ్పి సీఈవో, రిటర్నింగ్ అధికారి ఓబులమ్మ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రిసైడింగ్ అధికారులకు,ఏపీవో లకు బ్యాలెట్ బాక్స్‌ల వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సి.ఓబుళమ్మ, పులివెందుల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటపతి, ఒంటిమిట్ట అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ రంగస్వామి, డివిషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ వి.విజయలక్ష్మి, వి.రామాంజనేయులు , రిసోర్స్ పర్సన్స్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడి అప్రజాస్వామికం

### మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళి మోహన్ రెడ్డి



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడి అప్రజాస్వామికం అని ఖాజీపేట వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళి మోహన్ రెడ్డి అన్నారు. ఖాజీపేట లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లపురెడ్డి పల్లె పంచాయతీ నల్ల గుండు వారి పల్లె గ్రామంలో జెడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ నాయకులతో మాట్లాడి తిరిగి వస్తున్న సందర్భంలో వైసిపి నేత ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మరియు వేల్పుల రాములపై తీవ్రంగా దాడి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటి చర్య అని ఇలాంటి హింసా రాజకీయాలు కూటమిప్రభుత్వంకి తగదని హితవు పలికారు. జెడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాబలం వైకాపా వైపు ఉందన్న వాస్తవాలు గ్రహించిన తెదేపా దుండగులు ఇలాంటి భౌతిక దాడులు , బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని , గెలుపు ఓటములు అనేవి ప్రజాక్షేత్రంలో ప్రజల చెంతన తేల్చుకోవాలనీ రణక్షేత్రాన్ని సృష్టించి భయానక వాతావరణాన్ని సృష్టించి అల్లరిమూకల సహాయలతో గెలుపొందాలనుకోవటం తగదని అన్నారు. పోలీసులు సైతం నిష్పక్షపాత చర్యలు తీసుకుని దాడులకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రజాస్వామ్యం లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం మెప్మా సిబ్బంది కృషిచేయండి


### మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని నివసిస్తున్న పేద ప్రజలను గుర్తించి పి-4 ప్రోగ్రాం ద్వారా అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం మెప్మా సిబ్బంది కృషిచేయాలని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు .పురపాలక కార్యాలయం నందు బుధవారం మెప్మా సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. .ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పెరటి తోటలు, మిద్దె తోటలు పెంచేలా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించాలని వాటి వల్ల వచ్చే లాభాలతో పాటు ఆరోగ్య సమస్యలను దూరం పెట్టవచ్చునని వివరిస్తూ తెలియజేయాలని మెప్మ సిబ్బందికి ఆయన సూచించారు. ప్రజలు పెరటి తోటలు, మిద్దె తోటలు వలన ఉపయోగాలు అనేకం ఉన్నాయి. ఇవి కేవలం కూరగాయలు, పండ్లు, పువ్వులు పెంచడానికి మాత్రమే కాకుండా, మానసిక, శారీరక ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ఎంతో ఉపయోగపడతాయన్నారు. పెరటి తోటలో పండించిన కూరగాయలు, పండ్లు తాజావిగా, సేంద్రీయంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయిఅని ప్రజలకు వివరించాలన్నారు.ఇంట్లో పెంచుకున్న కూరగాయలు, పండ్లు పండించుకోవడం వలన బజార్లో అధిక నిధులు వెచించి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు కాబట్టి డబ్బు ఆదా అవుతుందిఅన్నారు.పెరటి తోటలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి గాలిని శుద్ధి చేస్తాయన్నారు. అదే విధంగా అట్టడుగులు ఉన్న పేద ప్రజలను గుర్తించి బిఫోర్ కార్యక్రమం ద్వారా అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని వారికి వివరించలన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది మెప్పు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాడికి నిరసనగా పులివెందులలో

# వైసీసీభారీ ర్యాలీ



### వైకాపా నాయకుల పై దాడులు హేయమైన చర్య - చోద్యం చూస్తున్న పోలీసులు
### తమ మౌనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దు - వైకాపా నాయకులతో కలిసి నిరసన ర్యాలీ - డి.ఎస్.పికి వినతి పత్రం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** వైకాపా ఎమ్మెల్సీ, వైకాపా నాయకుల పై దాడి హేయమైన చర్య అని, తాము మౌనంగా ఉన్నామని చేతకానితనంగా తీసుకోవద్దని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం నల్లగొండ వారి పల్లె గ్రామంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ వైకాపా నాయకుడు రామలింగారెడ్డిల పై దాడికి నిరసనగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథరెడ్డి,రాచమల్లు ప్రసాదరెడ్డి, రామ సుబ్బారెడ్డి,సతీష్ కుమార్ రెడ్డి, రెడ్డెం వెంకట సుబ్బారెడ్డిలు వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి భాకరాపురంలోని జగన్ క్యాంపు కార్యాలయం వద్ద నుంచి పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్కు చేరుకొని డిఎస్పి మురళి నాయక్ కు వైకాపా నాయకులు పై దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాడి జరిగి ఇంత సమయమైనా ఎందుకు స్టేట్మెంట్ రికార్డ్ చేయలేదని వారు డిఎస్పీని ప్రశ్నించారు అలాగే పోలీసులు ప్రమేయంతో దాడులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ మొన్న స్వతంత్ర అభ్యర్థి సురేష్ తో పాటు మరో నలుగురిపై దాడులు నిర్వహించారని, నిన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ వేల్పుల వైకాపా నాయకుడు రామలింగారెడ్డి పై తెలుగుదేశం నాయకులు విచక్షణరహితంగా దాడులు చేశారన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు ప్రేక్షకపాత వహిస్తున్నార తప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నల్లగొండ వారి పల్లెలో మహిళలు తెలుగుదేశం కార్యకర్తలపై తిరగబడకపోతే రమేష్ యాదవ్,రామలింగారెడ్డి లను చంపేవారని ఆయన తెలిపారు. పథకం ప్రకారమే టిడిపి నేతలు రాళ్లు రాడ్లతో దాడి చేశారని మండిపడ్డారు. తమ మౌనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దని ఎంపీ అవినాష్ రెడ్డి హెచ్చరించారు. సురేష్ రెడ్డి పై దాడి జరిపిన తెలుగుదేశం పార్టీ నాయకులే, మరల వైకాపా ఎమ్మెల్సీ నాయకులపై దాడి చేశారని, దాడి చేసిన వారిని కేసు నమోదు చేశారని, వారిని అదుపులోకి తీసుకోకపోవడంతో మరల దాడి చేశారన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గో సేవ చేయడం వలన సకల దేవతలను పూజించినట్లే



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** గోసేవ చేయడం వలన సకల దేవతలను పూజించినట్లే అని ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జన్మదిన సందర్భంగా పట్టణంలో గోసేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక శ్రీరాములపేటలోని కాన్పులాసుపత్రి వద్ద ఆయన గోవులకు ఆహారం అందించారు. అనంతరం మాట్లా డుతూ గోవు సకల దేవతా స్వరూపమని, గోవులను పూజించడం శ్రేయష్క రమన్నారు.కార్యక్రమంలో బిజేపి నాయకులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, పర మేశ్వరరావు, యజ్ఞవల్కి, రామిరెడ్డి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను జిల్లాలో మరింత కఠినతరం చేసి..రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాలులో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి.. వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను పాటించాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవించ కుండా చూడాలన్నారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో.. 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. జాతీయ రహదారుల్లో రోడ్డు సేఫ్టీ కన్సల్టెంట్ ను నియమించుకుని రోడ్డు ప్రమాదాల పై అనాలిసిస్ చేసి ప్రమాదాలను అరికట్టాలన్నారు.అలాగే స్పీడ్ లిమిట్ డిస్పే బోర్డ్స్ లను ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు.అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్,సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడం, బస్సులు ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్ జిల్లా సరిహద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. గువ్వల చెరువు ఘాట్ రోడ్డు ప్రమాదాలపై టోల్ గేట్ ల వద్ద పాంప్లేట్ ముద్రించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గువ్వల చెరువు ఘాట్ దిగే మలుపు వద్ద రోడ్డును విస్తరించాలన్నారుడ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జి.వి రమణ, , వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, విద్యుత్ శాఖల ఎస్.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు,కమీటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక శ్రావణ శుక్రవార వ్రతము

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** శ్రావణ మాసంలో వచ్చు శ్రీ వరలక్ష్మీ వ్రతం అనాదిగా హిందూ స్త్రీలు నిర్వహించుకునే విశిష్ట వ్రతము. ప్రతి సంవత్సరము క్రమం తప్పకుండా లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకునే అతి ముఖ్యమైన భక్తి పూర్వక కార్యక్రమం.ఇలాంటి కార్యక్రమమును సొంతంగా ఏర్పాటు చేసుకొని నిర్వహించుట ప్రతి ఒక్కరికి సాధ్యం కాకపోవచ్చు.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని స్త్రీలందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం దగ్గరలో ఉన్న దేవాలయాలు కేంద్రంగా సామూహికంగా కలిసి స్త్రీలందరూ ఈ వ్రతం ఆచరించు కోవాలనే ఉద్దేశంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం, గంగనపల్లి పంచాయతీ పరిధిలోని పొలతల మల్లేశ్వర స్వామి సన్నిధిలో 08.08.2025 న ఉదయం 9 గంటలకు శ్రావణ శుక్రవారం నాడు సామూహిక వరలక్ష్మీ వ్రతం ఆచరించు టకు అర్చకులు మరియు పురోహితుల సమక్షంలో ముత్తయిదువులందరిచే చేయ తల పెట్టినారు.కావున ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన మహిళలు తమ పేర్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయము, బ్రాహ్మణ వీధి, కడప నందు గాని,, లేదా పొలతల దేవస్థానం నందు గాని తమ పేర్లను నమోదు చేసుకోవచ్చునని ఈ కార్యక్రమం ఉచితముగా నిర్వహింప బడునని తెలిపారు.గమనిక... సామూహిక వ్రతము లో పాల్గొను మహిళలు కలశ పాత్ర (రాగి ఇతడి మరియు స్టీలు చెంబు)) తెచ్చుకోవలెను. ఇతర పూజ సామాగ్రి ఆలయము తరపున ఇవ్వబడుననీ ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణ నాయక్, టిడిపి నాయకులు రాజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు తెలిపారు..

## తల్లిపాల యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని మొయిళ్ళ కాల్వ పంచాయతీలోని గంగులయ్య గారి పల్లె అంగన్వాడీ కేంద్రంలో బుధవారం నాడు తల్లిపాల వారోత్సవంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ కల్పన ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు, బాలింతలకు తల్లిపాల విశిష్టత ప్రాముఖ్యత గురించి ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పాటల పోటీలు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని ఏపీ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రిన్సిపాలు శామ్యూల్ జోబ్, పిఈటి అనిల్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో వంద మీటర్ల పరుగు పందెంలో యోగా నాయక్ ప్రథమ బహుమతి, వెంకట చరన్ ద్వితీయ బహుమతి, ఈశ్వర్ మూడవ బహుమతి గెలుచుకున్నారు, 400 మీటర్ల పరుగు పందెంలో యోగ నాయక్ ప్రథమ బహుమతి, ఈశ్వర్ ద్వితీయ బహుమతి,శివ నాయక్ మూడవ బహుమతి గెలుచుకున్నారు. వీరందరికీ విజన్ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకులు పాపయ్య, ఉపాధ్యాయులు జయ రాములు మరియు ఇన్నయ్యచేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

## శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** శ్రావణమాసం పురస్కరించుకొని శుక్రవారం వరలక్ష్మీ పండుగ సందర్భంగా ముద్దనూరు రోడ్డు నూతన బస్టాండ్ సమీపాన కొలువై ఉన్న శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వహకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో వచ్చు శ్రీ వరలక్ష్మీ వ్రతం అనాదిగా హిందూ స్త్రీలు నిర్వహించుకునే విశిష్ట వ్రతము. ప్రతి సంవత్సరము క్రమం తప్పకుండా లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకునే అతి ముఖ్యమైన భక్తి పూర్వక కార్యక్రమమని పులివెందుల పట్టణ ప్రజలకు తెలియజేస్తూ శుక్రవారం మహాలక్ష్మీ ఆలయంలో వరలక్ష్మి పండగను పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రతి సంవత్సరం లాగే పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. అదే రోజు అన్నదాన కార్యక్రమాలు గ్రామోత్సవ కార్య క్రమాలు మేల వాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించబడునని తెలిపారు.

## ఊయలతో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చిన్నారి మృతి

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎర్రగుంట్ల అర్బన్ సీఐ నరేష్ బాబు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పురపాలక పరిధిలోని వినాయక నగర్ కాలనీలో నివాసం ఉండే చిన్నారి ఆరిఫా(9) అనే విద్యార్థిని ఇంటిలో ఊయలతో ఆడుకుంటూ ప్రమాదశాత్తు ఆ ఊయలే గొంతుకు బిగుసుకుని ఊపిరాడక మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎర్రగుంట్ల అర్బన్ సీఐ నరేష్ బాబు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పట్టణంలో వినాయక నగర్ లో నివాసం ఉన్న ఆలీ భాషా నాపరాయి గనిలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆలీ భాష కుమార్తె ఆరిఫా రానివనంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతుంది. పాఠశాల నుంచి సాయంత్రం ఇంటికి వచ్చింది. ఆ సమయంలో తల్లిదండ్రులు ఎవరు ఇంట్లో లేరు. ఆరిఫా ఇంటిలో ఉన్న ఊయలకు ఆడుకుంటూ ఆమె తల బిగుసుకోని అలానే ఉండిపోయింది. స్పృహ కోల్పోయి ఉన్న పాపను ఆసుపత్రికి తరలించారు . అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయంతో వినాయక నగర్ అంతా విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి. వందలాది మంది పాపం చూసి బోరున విలపించారు.

## వై.వి.యూ. స్నాతకోత్సవ ప్రక్రియ త్వరగా నిర్వహించాలి

### రిజిస్ట్రార్ పద్మకు వినతి పత్రం. టీ.ఎన్ఎస్ఎఫ్





**పెండ్లిమర్రి,, మేజర్‌న్యూస్ :** గత నాలుగు సంవత్సరాలుగా స్నాతక ఉత్సవం నిర్వహించక పోవడంతో ఎంతోమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన స్నాతకోత్సవం నిర్వహించాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు యోగి వేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్ పద్మకు బుధవారం నాడు ఓ వినతి పత్రం సమర్పించారు.. అలాగే యూనివర్సిటీలో వసతి గృహాల్లో వైఫై వసతులు మెరుగుపరచాలని కోరారు.... ఇంకా వారు పత్రికా ముఖంగా మాట్లాడుతూ, వై. వి.యూ.. స్నాతకోత్సవం నిర్వహించటానికి చాలా రోజుల క్రితం నోటిఫి కేషన్ ఇవ్వటం జరిగిందని సుమారు 13 వేల మంది విద్యార్థులు ఒరిజినల్ డిగ్రీ పట్టాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నత చదువులకు వెళ్లాలన్న,, ఏదైనా ఉద్యోగం సంపాదిం చాలన్న ఒరిజినల్ పట్టా అవసరం ఎంతైనా ఉందని, కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన స్నాతకోత్సవ ప్రక్రియ ను విజయవంతంగా నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టి. ఎన్ .ఎస్. ఎఫ్. జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, కార్యదర్శి అక్షయ్ కుమార్ రెడ్డి, టి ఎన్ ఎస్ ఎఫ్ వై. వీ. యూ.. అధ్యక్షుడు భరత్ సింహా, గంగన్న, రంజిత్, అబ్దుల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు..

# తేదపాతో జత – వైకాపాలో కలవరింత

### కూటమి అభ్యర్థి గెలుస్తుందన కారణంతోనే అన్ని గ్రామాల్లో పెరుగుతున్న చేరికలు

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కూటమి అభ్యర్థి గెలుస్తుందన కారణంతోనే అన్ని గ్రామాల్లో పెరుగుతున్న చేరికలు అని,తేదపాతో జత–వైకాపాలో కలవరింత మొదలైందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల మండల పరిధిలోని నలుపు రెడ్డి పల్లె గ్రామంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి అధ్యక్షతన, టిడిపి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, జమ్మలమడుగు ఆదినారాయణ రెడ్డి సమక్షంలో వైకాపా పార్టీ వీడి టిడిపిలోకి దాదాపు 80 కుటుంబాలు వలసలుగా చేయడం జరిగిందని వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి ప్రముఖులు మాట్లాడుతూ పులివెందుల మండల పరిధిలోని పలువురు త దేపాలో పార్టీలో చేరికలు పెరగడంతో టిడిపి నాయకులలో జోష్ పెరగడంతో రానున్న జడ్పిటిసి ఎన్నికలలో బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం 100% గ్యారెంటీ అని, టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై టిడిపి పార్టీకి అధిక ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోషమని, చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ప్రజలకు తెలియజేస్తూ జెడ్పిటిసి అభ్యర్థి లతా రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్‌ను 'భవ్య'కి అప్పగించడంపై ఉద్యోగుల నిరాసన

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** రాయలసీమ తాప విద్యుత్ కేంద్రం (ఆర్టీపీపీ) ఆసుపత్రిని "భవ్య" అనే చిన్న స్థాయి ప్రైవేట్ సంస్థకు అప్పగించడాన్ని ఉద్యోగులు, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని ప్రామాణికంగా కాపాడే బాధ్యత కలిగిన ప్రాజెక్ట్ హాస్పిటల్‌ను అర్హతలేని హాస్పిటల్‌కి అప్పగించడమేంటని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 1980లో కలమల్ల వద్ద స్థాపితమైన ఆర్టీపీపీ మొదటి దశ నుంచి విస్తరిస్తూ, ప్రస్తుతం దాదాపు 3,500 మందికి పైగా రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఉద్యోగులతో పాటు పరిసర గ్రామాల ప్రజలకూ అత్యవసర వైద్య సహాయంగా ఈ హాస్పిటల్ కీలకంగా నిలుస్తోంది. గత 15 ఏళ్లుగా ప్రముఖ యశోదా హాస్పిటల్ సంస్థ ఈ ఆసుపత్రిని నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలందిస్తోంది. హైదరాబాద్, విజయవాడ, సికింద్రాబాద్‌ల్లో బ్రాంచ్‌లు కలిగిన యశోదా సంస్థ, అద్భుతమైన వైద్య సేవలు అందించడంలో పేరు గడించింది. అయితే తాజాగా, ఈ హాస్పిటల్ నిర్వహణను చిన్న స్థాయి అర్‌ఎంపీ స్థాయిలో పనిచేసే "భవ్య" అనే ప్రైవేట్ హాస్పిటల్‌కు అప్పగించేందుకు జెన్కో యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకోవడం ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తిని రేపింది. విశేషంగా గమనించాల్సింది ఏంటంటే, యశోదా హాస్పిటల్ మాసిక రేట్ రూ.11,50,000 కాగా, భవ్య హాస్పిటల్‌కి ఇప్పిస్తున్న రేట్ రూ.15,57,575 , అంటే రూ.4,07,575 అధికంగా చెల్లించనున్నారు. తక్కువ ధరలో మెరుగైన వైద్యం అందించిన యశోదా సంస్థను విస్మరించి, అధిక ధర పెట్టి తక్కువ స్థాయి హాస్పిటల్‌కు అప్పగించడంలో భారీ లావాదేవీలున్నాయన్న అనుమానాలు ఉద్యోగుల్లో, కార్మిక సంఘాల్లో వెల్లివిరుస్తున్నాయి. ముఖ్యంగా, ఉద్యోగులకు ప్రతి ఏడాది నిర్వహించే ఆక్యుపేషనల్ హెల్త్ చెకప్ రేట్ల విషయంలోనూ ఇదే పరిస్థితి. యశోదా హాస్పిటల్ ఒక్క చెకప్‌కు రూ.1700 మాత్రమే వసూలు చేస్తుండగా, భవ్య



హాస్పిటల్ రూ.3800 చొప్పున వసూలు చేయడం ఉద్యోగులను తీవ్రంగా బాధించింది. తక్కువ ఖర్చుతో అధిక నాణ్యతగల వైద్యం అందించే సంస్థను పక్కన పెట్టి, అధిక ఖర్చుతో తక్కువ నాణ్యతగల సేవలు ఇచ్చే సంస్థను ఎంపిక చేయడంలో ఆర్థిక లాభాల పరోక్ష గుణకం ఉందన్న భావన ఏర్పడింది. ఈ అంశంపై ఏపీ జెన్కో కార్మిక సంఘాలు ఒకే స్వరంతో నిరసన తెలియజేశాయి. "భవ్య" వంటి చిన్న స్థాయి సంస్థకు ప్రాజెక్ట్ హాస్పిటల్‌ను అప్పగించడం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఇదే కొనసాగితే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించాయి. ప్రభుత్వ హాస్పిటల్‌గా నడిచే ఆర్టీపీపీ ఆసుపత్రిలో మెరుగైన పరికరాలు, అత్యవసర వైద్యం అందించే నిపుణులు అవసరమన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ఉద్యోగుల ఆరోగ్య హక్కులను కాలరాసే ప్రయత్నాలను తాము సహించబోమని స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రైవేటీకరణ కాదు ,ఉద్యోగుల ఆరోగ్యంపై కుట్ర," అని కార్మిక నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే భవ్య ఒప్పందాన్ని రద్దు చేసి, తిరిగి టెండర్ పిలిపించి అర్హత కలిగిన సంస్థలకు అప్పగించాలని, లేదంటే హాస్పిటల్‌ను ప్రభుత్వ నిర్వహణలో కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

# రామాపురంలో పొలం పిలుస్తోంది

### - మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులు ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు పంటల బీమా గడువు ఆగస్టు 14వ తేదీ వరకు ఉంటుందని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని రామాపురం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో వేరుశనగ, పంట సాగు చేస్తారని గింజ లో నూనె శాతం పెరగడానికి జిప్సమ్ వేసుకోవాలని, ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి చెప్పడం జరిగింది. జింక్, జిప్సమ్, వంటి సూక్షమ్మ పోషకాలను త్వరలో 50%రాయితీ తో అందిస్తామన్నారు... అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకం యొక్క అమౌంటు రైతుల యొక్క బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని పేమెంట్ స్టేటస్ చెకింగ్ కోసం లింకును కూడా ఇవ్వడం జరిగిందని వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ అమౌంటు పడకపోవడానికి గల కారణములను కూడా వివరించడం జరిగింది. క్రాప్ ఇన్సూరెన్స్ కి సంబంధించి ఉల్లి, జొన్న,మినుము, కంది, పసుపు పంటలకు ఇన్సూరెన్స్ నమోదు చేసుకునేందుకు ఆగస్టు 14 వరకు గడువును పెంచడం జరిగిందన్నారు. ఆయా పంటలు సాగుచేసిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పంట నమోదు ప్రాముఖ్యతను రైతులకు వివరించడం జరిగింది. పంటలు సాగు చేసే ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ వ్యవసాయ అధికారి ఏలిగొండ్ల మిరియాం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్ల అర్బన్ సీఐగా విశ్వనాథరెడ్డి నియామకం



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల అర్బన్ సిఐ గా విశ్వనాథరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి ఇక్కడ సిఐగా పనిచేస్తున్న నరేష్ బాబును జమ్మల మడుగు కు బదిలీ అయ్యారు. రాయ చోటి పట్టణంలో ట్రాఫిక్ సిఐగా పనిచేస్తున్న విశ్వనాధ్ రెడ్డిని సాధారణ బదిలీలో భాగంగా ఎర్రగుంట్ల సీఐగా బదిలీ చేశారు. ఈ మేరకు పోలీస్ శాఖ ఉన్న తాధి కారి నుంచి ఉత్తర్వులు నిల బడ్డాయి . అతి త్వరలో ఎర్రగుంట్ల సీఐగా విశ్వనాధ్ రెడ్డి పదవి బాధ్యతలను చేపట్టనున్నారు .సీఐ విశ్వనాధ్‌రెడ్డి గతంలో పొద్దుటూరు, కడప, రాయచోటి పనిచేశారు.

# అన్నం పరబ్రహ్మాం స్వరూపం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో నిత్య అన్నదానం జరుగును . శ్రీ గోవింద మామ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మాస కళ్యాణ మహోత్సవం సందర్భంగా అన్నదానంలో నూతనంగా భక్తుల వద్దకే భోజనం తిరుమల మాదిరిగా వడ్డించే కార్యక్రమాన్ని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ శ్రీకారం చుట్టి బుధవారం ప్రారంభించారు. అలాగే రుచికరమైన భోజనాన్ని ఆయన చేతుల మీదుగా అందరికీ వడ్డించారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ని భక్తులు, స్థానిక ప్రజలు, స్థానిక నాయకులు ఆయనను అభినందించారు.

# జెండా ఊపి ప్రచారం ప్రారంభించిన తులసిరెడ్డి

### - పులివెందుల అభివృద్ధి అంతా కాంగ్రెస్ పాలనలోనే



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారాన్ని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. బుధవారం వేంపల్లెలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి, నియోజకవర్గ ఇంచార్జీ ధృవకుమార్ రెడ్డి, అభ్యర్థి శివకళ్యాణ్ రెడ్డితో కలిసి ఆయన పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 12న పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక జరగబోతోందన్నారు. మొయిళ్ళ శివకళ్యాణ్ రెడ్డి హస్తం గుర్తు మీద కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్నారన్నారు. హస్తం గుర్తు మీద ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లకు తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. పులివెందుల అభివృద్ధి అంతా కాంగ్రెస్ పాలనలోనే జరిగిందన్నారు. జేఎన్టియూ, ట్రిపుల్ ఐటీ, చిత్రావతి, పైడిపాళెం, లింగాల కెనాల్ కాంగ్రెస్ హయాంలో వచ్చాయన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్, పంటల బీమా సకాలంలో అమలు, ఇన్పుట్ సబ్సిడీ, పావలావడ్డీ, సున్నావడ్డీ, రుణమాఫీ పథకాల అమలు, పులివెందుల పట్టణంలోనీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పా రామం, అంతర్జాతీయ పశు పరిశోధన కేంద్రం, రింగ్ రోడ్లు, నాలుగు వరు సల రోడ్లు కాంగ్రెస్ తోనే సాధ్యమైందని గుర్తు చేశారు. ఇవే కాకుండా మరె న్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, రైతుల పార్టీ, కాంగ్రెస్ గుర్తు హస్తం... హస్తం మన నేస్తమ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమర్నాథరెడ్డి, సుబ్రమణ్యం, సిరా జుద్దీన్, గౌస్ పీర్,రామకృష్ణ, ఉత్తన్న, వెంకటేష్, రామాంజనేయరెడ్డి ంపాల్గొన్నారు.

# డ్రగ్స్ తోనే కుటుంబాలు విచ్ఛిన్నం - పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకం

### మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** డ్రగ్స్ తోనే కుటుంబాలు విచ్ఛిన్నం కావడం పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకం అని మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి అధ్యక్షత న మాదక ద్రవ్యాల నివారణ పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి కారణం గా ముఖ్యం గా పేద,మధ్యతరగతి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని కుటుంబం లోని పెద్దలు ఈ వ్యసనాలకు బానిస అవ్వడం తో భావి భారత పౌరులు గా తయారు కావలసిన పిల్లల అభివృద్ధి లో కుంటు పడటం కుటుంబం లోని పరిస్థితుల కారణంగా పిల్లలు చిన్న వయసు లోనే అసాంఘిక కార్యకలాపాలకు గురి అవుతున్నారని, ఇలాంటి మాదక ద్రవ్యాల వలన కలిగే అనార్థాల గురించి నిరంతరం చర్చించుకుంటూ మాదక ద్రవ్యాల నివారణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా పొగాకు కౌన్సిలర్ సుమలత మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం లో పొగాకు, మద్యపానం,గంజాయి లాంటి మాదక ద్రవ్యాలు, మత్తు పానీయలకు యువత బానిస అవుతుండటంతో మానవ మనుగడకు పెను ప్రమాదం గా ఉందని, తక్షణమే వీటి బారి నుండి బయట పడేందుకు పులివెందుల, కడప రిమ్స్ లాంటి ప్రభుత్వ ఆసుపత్రు లలో మత్తు నియంత్రణ కేంద్రాలు




ఉన్నాయని ఆ కేంద్రాలను సంప్రదించి మత్తు నియంత్రణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా టీబీ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ధూమపానం, మధ్యపానం లాంటి వ్యసనాలతో ఆరోగ్యం దెబ్బ తినడం తో పాటు క్యాన్సర్ లాంటి దీర్ఘ కాలిక వ్యాధులతో కుటుంబం ఆర్థి కంగా వెనుకబడుతుంది అన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు అతిధులు మరియు విద్యార్థిని ల చేతుల మీదుగా మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాను తెలియజేసే పోస్టర్ లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

# రచ్చబండ చర్చ కార్యక్రమం

**కళ్ళకు అభివృద్ధి కనపడుతుంది మాజీ జడ్పిటిసి వెంగముని – నా ఓటు సైకిల్ గుర్తుకే – టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం పరిధిలోని నల్లపరెడ్డి పల్లె గ్రామంలో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి రచ్చబండ వద్ద బుధవారం చర్చకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి అందుతున్నాయని గ్రామ ప్రజలు తెలిపినట్టు ఆయన తెలిపారు. రచ్చబండ చర్చ కార్యక్రమంలో భాగంగా వైకాపా మాజీ జెడ్పిటిసి వెంగమునితో మాట్లాడితే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కళ్ళకు కట్టినట్టు ఉందని నా ఓటు కూటమి ప్రభుత్వానికే సైకిల్ గుర్తుకే వేస్తానని చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. ఒక మాజీ ప్రజాప్రతినిధిగా కళ్ళు మూసుకొని వైయస్సార్సీపీకి ఏ విధంగా ఓటు వేయలేనని నిర్భాటంగా చెప్పడం జరిగిందన్నారు. ఈ విధంగా గ్రామాలలో రచ్చబండ కార్యక్రమాలలో ప్రజల వద్ద కూర్చుని చర్చిస్తే వారు నిర్భాటంగా సైకిల్ కు



ఓటు వేస్తామని చెప్పడం జరుగుతుందన్నారు. ఇన్ని సంవత్సరాలు విస్కీ బేజారిపోయారని వారి మాటలు వింటే అర్థమయిపోతుందన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా ప్రజల నాడిని బట్టి టిడిపి అభ్యర్థి మా రెడ్డి లతారెడ్డి 12వ తేదీ జరిగే ఎన్నికలలో గెలవడం తధ్యం అన్నారు.

## నేడు ఖాజీపేట ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష్యుని ఎన్నిక



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట పట్టణంలో వెలసిన వాసవీ కన్యక పరమేశ్వరి మాత కోవెలలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుని ఎన్నిక జరగనుంది . ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఆర్యవైశ్య సోదరులు కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ప్రస్తుతం దరిసా గంగిశెట్టి అధ్యక్షునిగా కొనసాగు తున్నారు. ఈయన పదవీ కాలం పూర్తి కావస్తుండటంతో గురువారం నాడు కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి ఆర్యవైశ్య సోదరులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రస్తుతం ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి తాతా వెంకట సుబ్రమణ్యం (మీసేవ సుబ్రహ్మణ్యం) మరియు మడియాల మురళి కృష్ణలు పోటీ పడుతున్నారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడి ఎన్నికలలో మొత్తం 173 ఓట్లు ఉన్నాయి. ఖాజీపేట బస్టాండ్ పరిధిలో 110 ఓట్లు ఉండగా మెయిన్ బజారులో 63 ఓట్లు ఉన్నాయి. మొత్తం 173 ఓట్ల లోఎక్కువ ఓట్లు సాధించిన వారు అధ్యక్ష పదవికి ఎన్నికవుతారు. రాజకీయ ఎన్నికలకు ఏమాత్రం తగ్గకుండా పోటాపోటీగా ఇరువర్గాలు ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.

## రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జేడీ చంద్ర నాయక్




**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని మురారి చింతల రైతు సేవా కేంద్రాన్ని వ్యవసాయ శాఖ జేడీ చంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీ చేసి ఆ గ్రామ రైతులతో ముచ్చటించారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందుతున్న సేవల గురించి ఆరా తీస్తూ రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ చేయాలని అలాగే రైతులు కూడా మోతాదుకు మించి యూరియా వాడితే భూమి సారవంతం కోల్పోతుందని రైతులకు తెలియచేశారు. అదేవిధంగా రైతు సేవా కేంద్ర సిబ్బంది ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ ఆ గ్రామంలో పండించే వివిధ రకాల పంటల సాగులో సస్య రక్షణ చర్యలు, చీడ పీడల నివారణ గురించి తెలియచేయాలన్నారు.అదేవిధంగా ఈ ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన ప్రతి పంట కూడా ఈ క్రాప్ బుకింగ్ చేయాలని సిబ్బందికి ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ , రైతు సేవా కేంద్ర సిబ్బంది శర్ఫుద్దీన్, గ్రామా రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల సొసైటీ బ్యాంక్ చైర్మన్‌గా కల్లూరి వెంకట కృష్ణారెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం ఎర్రసాల గ్రామానికి చెందిన కల్లూరు వెంకట కృష్ణారెడ్డిని పోరుమామిళ్ల మండల సొసైటీ బ్యాంక్ చైర్మన్ గా నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన అభిమానులు కేక్ కట్ చేసి, పట్టణంలో టపాసులు పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి లకు కృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

## డా.. వసు గోవర్ధన్ రెడ్డికి హంబుల్ రెన్యూడ్ రీసెర్చ్ ఫెలోషిప్ సత్కారం (జర్మనీ)



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** వై. వి. యూ.. సహా ఆచార్యులు డాక్టర్ వసు గోవర్ధన్ రెడ్డి ఈ ఏడాది మే 1 నుండి జూలై 31 వరకు మూడు నెలల రెన్యూడ్ రీసెర్చ్ ఫెలోషిప్ ను జర్మనీలో పూర్తి చేయటం జరిగింది.... ఈ సందర్భంగా ఆయనను జర్మనీలోని హంబుల్ రెన్యూడ్ రీసెర్చ్ ఫెలోషిప్ తో సత్కరించారు.. ఈయన ప్రొఫెసర్ రెనే విల్ హెల్మ్ మార్గదర్శకత్వంలో అసమాన ఆర్గానో క్యాటలిస్ట్ లో తన పరిశోధన చేశారు... తన ఫెలోషిప్ సమయంలో డాక్టర్ వసు గోవర్ధన్ రెడ్డి ఎన్ హెపిరోసైక్లిక్ కార్బినెస్ లు వాటి ఉత్ప్రేరక అనువర్తనాల పనితీరును గమనించారు.. ఆ రంగంలో స్థిరమైన వృద్ధి పలితాలను తెచ్చారు. ఈయన అనేక ప్రొఫెషనల్ నెట్వర్కింగ్ ఈవెంట్లలో భాగస్వాములయ్యారు.జూన్ 5 వ, తేదీ (2025) కొప్పుల్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ లో జరిగిన జర్మన్ కెమికల్ సొసైటీ కొలోక్వియంలో కొత్త ఎన్ హెటిరో సైక్లిక్ కార్బన్ కాంప్లెక్స్ ల సంశ్లేషణ, వాటి ఉత్ప్రేరక అనువర్తనాల పై ఆయన ఉపన్యసించారు. జూన్ లో బెర్లిన్ లో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశంలో సోన్ బెల్లేవ్లో ఏ.వి.టి.హెచ్. అవార్డు గ్రహీత.లందరికీ జర్మన్ ఫెడరల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఫ్రాంక్ వాల్టర్ స్టెయిన్ మీర్ ఇచ్చిన విందులో పాల్గొని ఆయనతో కాసేపు ముచ్చ టిం చారు. సందర్భంగా జర్మన్ దేశంలో తన పరిశోధనకు అనుమతి ఇచ్చిన యోగి వేమన యూనివర్సిటీ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసుకున్న డాక్టర్ వసు గోవర్ధన్ రెడ్డిని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు,కుల సచివులు ఆచార్య పి.పద్మ,ప్రిన్సిపల్ శ్రీనివాస్,సహచరఅధ్యాపకులు అభినందించారు.

## స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** స్టేట్ టీచర్స్ యూనియన్ మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మైదుకూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఐన నంద్యాలం పేట, శెట్టివారి పల్లి, వనిపెంట, లెక్కలవారిపల్లి,మైదుకూరు ఉర్దూ హైస్కూల్ ,గర్ల్స్ హై స్కూల్,ఎస్. మైదుకూరు ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ కూశెట్టి పాలకొండయ్య, ఎస్టీయు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ మాట్లాడుతూ విద్యా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎస్టీయు కృషి చేస్తుందని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న డిఏలను చెల్లించాలని ,ఐ ఆర్ ప్రకటించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వై. వెంకట సుబ్బయ్య, అసోసియేట్ అధ్యక్షుడు జి.మల్లేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బి.కె సురేష్,ఎస్టీయు మైదుకూరు రీజియన్ కన్వీనర్ వెంకటేశ్వర రాజు,ఎస్టీయు మైదుకూరు మండల అధ్యక్షులు రమణయ్య,జి. చంద్ర శేఖర్,కె.ఆనంద రావు, యూ.రవీంద్రా రెడ్డి, ఈ. ఈశ్వరయ్య, కిరణ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ గుర్రప్ప యాదవ్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి అర్హుడు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** అడ్వకేట్ గుర్రప్ప యాదవ్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి అర్హుడని నందమూరి యువ సేవా సమితి అధ్యక్షుడు గోమేదికం సుదర్శన్ పేర్కొన్నారు. బుధవారం నందమూరి యువ సేవా సమితి సభ్యులు స్థానిక గుర్రప్ప యాదవ్ కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందమూరి వీరాభిమానిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, తెలుగు దేశం పార్టీ కార్యకర్తగా పార్టీ విజయాల కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా పార్టీని బలోపేతం చేయడంలో చురుకైన పాత్ర పోషించడమే కాకుండా గత వైసిపి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడుని అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేసి చెరసాలలో నిర్బంధించినపుడు బాబు తో నేను అంటూ 53 రోజులు పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించిన వెనుకబడిన యాదవ సామాజిక వర్గానికి చెందిన సి.గుర్రప్పయాదవ్ ని ప్రొద్దుటూరు అసిస్టెంట్ సెషన్ జడ్జి కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం నియమించడం ఆనందక రమన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసేవాసమితి ఉపాధ్యక్షులు సిజె. వెంకటసుబ్బయ్య, కార్యదర్శి జియస్.చాందుబాష, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఐ.ఎస్.ఎఫ్ కమలాపురం ఏరియా నూతన కమిటీ ఎన్నిక

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

**కమలాపురం మేజర్‌న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కమలాపురం ఏరియా నూతన కమిటీ ఎన్నిక సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ కమలా పురం ఏరియా అధ్యక్షులుగా రాఘవేంద్ర, కార్యదర్శిగా షేక్ సాదిక్, ఉపాధ్యక్షుడిగా మణికంఠ రెడ్డి,తిలక్ సహాయ కార్యద ర్శులుగా షేక్ రాబాని సుబ్బరాయుడు వెంకట సాయి కోశాధి కారిగా శశి కాంత్ సోషల్ మీడియా సభ్యులుగా ఫయాజ్ అంజి తదితరులను ఏరియాకమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది..ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పైన రాజీలేని పోరాటం చేయాలని వారు అన్నారు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను వారు అభినందించారు నూతనంగా ఎన్నికైన ఏఐఎస్ఎఫ్ కమలా పురం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, సాధిక్ లు మాట్లాడుతూ నియోజ వర్గంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పైన రాజీలేని పోరాటం నిర్వహిస్తామని తెలిపారు...ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థులపై ఫీజుల భారం అధికమవుతుందని నిబంధన విరుద్ధంగా విద్యాసంస్థలు నడుపుతున్న యాజ మాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరడం జరిగింది... ఎస్సీ ఎస్టీ బీసీ



మైనారిటీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పం దిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్య క్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగేశ్వరావు ,రెడ్డయ్య రమణ మాజీ ఏఐఎస్ఎఫ్ నాయుకులు న్యాయవాది ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# కమనీయం శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** భూత భవిష్యత్తు వర్తమాన రచించిన జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో అశేష జనవాహిని మధ్య కన్నుల పండుగగా శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణ మహోత్సవం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ , ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ విగ్రహ దాతలు బెంగళూరు వాస్తవ్యులు గౌరీ శంకర్ వారి కుటుంబ వారు అందజేశారు. పూర్వపు మఠాధిపతి జేష్ఠ కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి దంపతుల సమక్షంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ నిర్వహించారు.,ఈ కళ్యాణ మహోత్సవాన్ని లో బ్రహ్మశ్రీ పాణ్యం దత్త శర్మ గారిచే ప్రవచనం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వైభవం ప్రవచనం నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి తిలకించడానికి రాష్ట్ర నను మూల నుంచి అధిక సంఖ్యలు భక్తులందరూపాల్గొన్నారు .ప్రథమ మాస కళ్యాణ మహోత్సవం సందర్భంగా దక్షిణ రాజా గోపురం పంచ కలశ ప్రతిష్టాపక కార్యక్రమం, గోపూజ, గర్భాలయం నుంచి కళ్యాణమూర్తుల ఊరేగింపు నూతన కళ్యాణ మండపం నిర్వహించారు. ఈ ఉత్సవాలు డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్, ఏసి మల్లికార్జున ప్రసాద్ ,పూర్వపు మఠాధిపతి కుమారులు ,భద్రయ్య స్వామి, వీరంభట్లయ్య స్వామి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తోట్లపల్లి అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వాముల వారు పాల్గొన్నారు. ఎంపీపీ వీరనారాయణరెడ్డి , తెలుగుదేశం నాయకులు ఎస్సార్ శ్రీనివా సులురెడ్డి , పూజ శివ యాదవ్ , మార్కెట్ యాడ్ డైరెక్టర్ వనజ, విలే కరుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి , నరసింహ గౌడ్ ,రాజగోపురం కట్టించిన దాత రమణయ్య యాదవ్ ,ప్రొద్దుటూరు బ్రహ్మ పదం కృష్ణ మాచార్యులు స్వామి ,విశ్రాంతి ఉద్యోగస్తులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించండి

## గెలుపు ఓటమిలో సర్వసాధారణం - ఇంటింటా ప్రచారంలో ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈ నెల 12వ తారీకు రానున్న జడ్పీటిసి ఎన్నికలను సజావుగా నిర్వహించండి ఎన్నికలలో ఓటమి గెలుపులు సర్వసాధారణమని పులివెందుల మండల పరిధిలోని కణంపల్లిలో బుధవారం ఇంటింటా జడ్పీటిసి ఎన్నికల ప్రచారంలో ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు .

ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, సతీష్ రెడ్డి , వేల్పుల రాము, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ముందుగా ప్రతి గడపగడపకు వెళ్లి జడ్పీటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు. సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి నాయకులు చెబుతున్నటువంటి మాయ మాటలను నమ్మవద్దని ప్రభుత్వం అధికారం చేపట్టి 14 నెలలు గడుస్తున్న ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చలేదన్నారు, కేవలం వైసీపీ నాయకుల మీద కార్యకర్తల మీద కక్ష సాధింపులు తప్ప, ప్రజలకు ఏమి చేసింది లేదని అన్నారు, అధికారాన్ని డబ్బులు పోలీసులను అడ్డం పెట్టుకొని గెలవాలని కూటమ నాయకులు



ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి ప్రయత్నాలను తిప్పి కొట్టి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజల ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయ కులు కార్యకర్తలు గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిక నేపథ్యంలో పోలీసు బలగాలు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఆగస్టు నెల 12 న ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో మండలంలోని చింతరాజుపల్లి, గాండ్లపల్లి, బోయపల్లి సమస్యాత్మక గ్రామాల్లో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప సబ్ డివి జనల్ పోలీస్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వర్లు గారి ఉత్తర్వుల మేరకు మంగళవారం సాయుధ బలగాలతో పోలీసు అధికారులు ఫ్లాగ్ మార్చ్ మరియు కార్డన్ అండ్ సర్చ్ నిర్వహించారు. ప్రశాంత, స్వేచ్ఛాయుత ఎన్నిక లక్ష్యంగా రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పిస్తూ చింతరాజుపల్లి, గాండ్లపల్లి, బోయపల్లి గ్రామాల్లో ఈ కవాతు నిర్వహించారు. ఎవరైనా ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సి.ఐ , స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యర్రబల్లె తాండాలో జడ్పీటిసి ఎన్నికల ప్రచారం

## సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

## ఓటర్లను అభ్యర్థిస్తున్న జడ్పీటిసి అభ్యర్థి మా రెడ్డి లతా రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని యర్రబల్లె తాండాలో బుధవారం పులివెందుల జడ్పీటిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి మారెడ్డి లతా , మారెడ్డి రామ్ రెడ్డిలు జడ్పీటిసి ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ జడ్పీటిసి ఎన్నికలలో తనను అత్యంత మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఒక్కచంద్రబాబునాయుడు తోనే సాధ్యమవు తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రజలకు చెప్పిన హామీలు నెరవేర్చే దిశలో ప్రభుత్వం ఒక్కొక్క హామీలను నెరవేర్చుకుంటూ వస్తోందని, ఈనెల ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతోందని, ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా అని తెలుసుకుంటూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రేణులు శ్రేయోభి లాషులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

## - విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** నేడు చింతకుంట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడును అని దువ్వూరు మండల విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం ఏఈ రాజ్ కుమార్ మాట్లాడుతూ గురువారం చింతకుంట సబ్ స్టేషన్ నందు మారమ్మత్తుల జరుగు చున్నవి.ఈ సందర్భంగా ఉదయం. 10.00 గంటల నుండి 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. దయ చేసి వినియో గదారులు సహకరించ వలసినదిగా ఆయన తెలిపారు